నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పంజాగుట్ట, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): మరమ్మతుల కారణంగా బంజారాహిల్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ జి.గోపి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు 11కేవీ హైటెక్ థియేటర్ జూబ్లీహిల్స్ ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 వరకు 11కేవీ ఇమేజ్ ఆస్పత్రి, పీఈఐ ఓహెచ్ ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదని ఆయన పేర్కొన్నారు.

గ్రీన్ ల్యాండ్స్ ఏడీఈ పరిధిలో..

మరమ్మతుల కారణంగా గ్రీన్ ల్యాండ్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ చరణ్‌సింగ్ తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు 11కేవీ కల్యాణ్‌నగర్ పార్క్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో.. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు 11కేవీ ప్రభుత్వ ఆస్పత్రి ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 వరకు 11కేవీ కల్యాణ్‌నగర్ పార్క్, ప్రభుత్వ ఆస్పత్రి ఫీడర్ల పరిధిలోని పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదని వెల్లడించారు.



టీడీపీ సభ్యత్వ నమోదులో ఆ పార్టీ నాయకులు

కృష్ణానగర్‌లో టీడీపీ సభ్యత్వ నమోదు

యూసుఫ్‌గూడ, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర టీఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు ఏబీఆర్ మోహన్‌రావు ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడ డివిజన్ పరిధిలోని కృష్ణానగర్‌లో టీడీపీ నాయకులు ఆదివారం సభ్యత్వ నమోదు కారక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురికి టీడీపీ సభ్యత్వం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సిటీ కన్వీనర్ సాయిబాబా, నగర ప్రధాన కార్యదర్శి బాలరాజ్‌గౌడ్, టీఎన్‌టీయూసీ మాజీ ప్రధాన కార్యదర్శి రత్నాకర్, సీనియర్ నాయకుడు జగదీష్, ఝాన్సీ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.



వస్త్రంతో తయారు చేసిన బ్యాగులను పంపిణీ చేస్తున్న లయన్ అన్నెం కోటిరెడ్డి

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేతి సంచుల పంపిణీ

ఎర్రగడ్డ, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ఎర్రగడ్డ రైతు బజారులో వస్త్రంతో తయారు చేసిన చేతి సంచులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లయన్ అన్నెం కోటిరెడ్డి మాట్లాడుతూ.. ప్లాస్టిక్‌ను పూర్తిగా నిర్మూలించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు కూరగాయల మార్కెట్‌కు వచ్చినవారి దగ్గర ఉన్న ప్లాస్టిక్ సంచులను తీసుకొని వస్త్రంతో తయారు చేసిన బ్యాగులను ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ లయన్ అనుమల రంజిత్‌కుమార్‌రెడ్డి, క్లబ్ డైరెక్టర్ లయన్ సంపత్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

జీవన్‌దాన్ కోఆర్డినేటర్‌గా డాక్టర్ శ్రీభూషన్ రాజు

హైదరాబాద్ సిటీ, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): అవయవదానంపై అవగాహన కలిగించి, అవయవదానాలను ప్రోత్సహిస్తున్న జీవన్‌దాన్ కోఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ డాక్టర్ శ్రీభూషన్ రాజును నియమిస్తూ తెలంగాణ హెల్త్ మెడికల్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఆయన నిమ్స్‌లో నెఫ్రాలజీ వైద్యుడిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా రాజును నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్పతోపాటు వైద్యులు, సిబ్బంది అభినందించారు.

సుప్రీంకోర్టు తీర్పుతో మాలల్లో చైతన్యం

- ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

తిరుమలగిరి, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుతో మాలల్లో చైతన్యం వచ్చిందని ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. ఆదివారం బొల్లారంలోని రిసాలబజార్ అంబేడ్కర్ సామాజిక భవనంలో ఏర్పాటు చేసిన సుప్రీంకోర్టు తీర్పు మాలల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. రాజ్యాంగ పరంగా ప్రతీ సామాజిక వర్గం తమ హక్కుల కోసం పోరాడవచ్చన్నారు. మాలలు సంఘటితం కావాల్సిన అవసరముందన్నారు. మాల సామాజిక వర్గంపై ఇంతవరకు రాజకీయ నేతలు దృష్టి పెట్టలేదన్నారు. ఇకనుంచి దృష్టి పెట్టేలా మాల సంఘాలు సత్తా చాటాలన్నారు. డిసెంబరులో జరిగే మాల మహాసదస్సు ద్వారా రాజకీయ నేతలకు కనువిప్పు చేస్తామన్నారు. అంతకుముందు సదర్‌బజార్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ రాజు ఉస్తాద్, కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యుడు లోకనాథం, సదస్సు కన్వీనర్లు శ్రీరాములు, రమేష్, ఉస్తాద్, నర్సయ్య, చెన్నయ్య పాల్గొన్నారు.

శిథిలమైన ఇళ్లల్లో పాడుపని!

- అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా పాటిగడ్డ ప్రభుత్వ క్వార్టర్స్
- నిర్వహణ లోపంతో శిథిలావస్థకు చేరిన వందలాది ఇళ్లు
- పట్టించుకోని అధికారులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు



శిథిలావస్థకు చేరిన పాటిగడ్డ క్వార్టర్స్

బేగంపేట, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): బేగంపేట పాటిగడ్డ ప్రభుత్వ క్వార్టర్స్ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. భవనాలు శిథిలావస్థకు చేరడంతో మందుబాబులు, పేకాట రాయుళ్లు, గంజాయి బ్యాచ్ ఇక్కడ తిష్టవేస్తున్నారు. వ్యభిచార కార్యకలాపాలు సైతం నిర్వహిస్తున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై దౌర్జన్యాలకు దిగుతున్నారు. రాత్రి సమయంలో అటువైపు వెళ్లే పరిస్థితి లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల నిర్లక్ష్యంతో..

రాష్ట్ర ప్రభుత్వంలోని పలు విభాగాల్లో పనిచేసే ఉద్యోగుల కోసం ఉమ్మడి రాష్ట్రంలో పాటిగడ్డలో ప్రభుత్వ క్వార్టర్స్‌ను నిర్మించారు. సుమారు 500లకు పైగా ఇళ్లను నిర్మించారు. అయితే కాలక్రమేణా వీటి నిర్వహణపై అధికారులు శ్రద్ధ చూపకపోవడంతో ఇక్కడ నివసించే ఉద్యోగులు ఖాళీ చేసి వెళ్లిపోయారు. ప్రస్తుతం మూడోవంతు ఇళ్లు ఖాళీగా ఉన్నాయి. ఇవి శిథిలావస్థకు చేరుకోగా.. ఉద్యోగులు నివసిస్తున్న కొన్ని ఇళ్లకు సైతం పగుళ్లు వచ్చాయి. ఖాళీగా ఉన్న ఇళ్ల మధ్యలో చెట్లు పెరగడంతో ఆకతాయిలకు ఆవాసంగా మారింది. రాత్రి వేళ్లలో కార్లలో వచ్చి ఇక్కడ మద్యం తాగుతుంటారని , గతంలో ఇక్కడ పలు హత్యలు సైతం జరిగాయని స్థానికులు చెబుతున్నారు. రాత్రి 9 గంటల నుంచి తెల్లవారుజామున 3 గంటల వరకు ఇక్కడ అసాంఘిక కార్యకలాపాలు సాగుతుంటాయని, నిత్యం గంజాయి బ్యాచ్ తిష్టవేసి ఉంటారని పలువురు పేర్కొంటున్నారు. పాడు బడిన ఇళ్లలోని ఐరన్ గ్రిల్స్ కిటికీలు, తలుపులు దొంగలు తీసుకెళ్లారు. చెట్లు ఏపుగా పెరగడంతో రోడ్డు సైతం మూసుకుపోయింది. వీటి నిర్వహణకు అధికారులు ప్రతి ఏడాది బడ్జెట్ కేటాయిస్తున్నా ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఎలాంటి ఫలితం ఉండటం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో నివసించే ఈ ప్రాంతలో పోలీస్ పెట్రోలింగ్ లేకపోడంతో పలుమార్లు మహిళల నగలను దొంగలు కాజేశారు. రాత్రి వేళల్లో పోలీసులు ఇటువైపు రావాలని, ఉన్నతాధికారులు దృష్టిసారించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరతున్నారు.

చట్ట వ్యతిరేక శక్తులపై నిఘా

పాటిగడ్డ క్వార్టర్స్‌లో పాడుబడిన ఇళ్ల వద్ద ప్రత్యేక నిఘా ఉంచాం. మద్యం, గంజాయి తాగుతూ పట్టుబడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నాం. పాడుబడిన ఇళ్లలో అసాంఘిక కార్యకలాపాలు చేపట్టే వారి వివరాలను 100 నంబర్‌కు కాల్ చెప్పాలి. ఈ ప్రాంతంపై పలు ఫిర్యాదులు రావడంతో పోలీసు పహారా పెంచాం.

- రామయ్య, ఇన్‌స్పెక్టర్, బేగంపేట

తెలుగు భాష పరిరక్షణకు కృషి అభినందనీయం

- విశ్రాంత ఐఏఎస్ అధికారి కేవీ రమణాచారి



కార్యక్రమంలో మాట్లాడుతున్న విశ్రాంత ఐఏఎస్ అధికారి కేవీ రమణాచారి

ఖైరతాబాద్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): పలు సంస్థలు ఏకతాటిపైకి వచ్చి తెలుగు భాష పరిరక్షణకు కృషి చేస్తుండటం అభినందనీయమని విశ్రాంత ఐఏఎస్ అధికారి కేవీ రమణాచారి అన్నారు. యువభారతి సాహితీ సాంస్కృతిక సంస్థ, వంశీ ఇంటర్నేషనల్ సంయుక్త ఆధ్వర్యంలో తెలుగు భాషకు పూర్వ గౌరవం తీసుకురావడంలో భాగంగా తెలుగు వెలుగు సమాఖ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా తొలి సమావేశం ఆదివారం రాత్రి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ కామర్స్ (ఐఐఎంసీ)లో నిర్వహించారు. పలువురు భాషాభిమానులతో పాటు ప్రముఖ రచయితలు, సాహితీవేత్తలు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రమణాచారి మాట్లాడుతూ.. యువభారతి ఆధ్వర్యంలో అన్ని సంస్థలు కలిసిరావడం సంతోషకరమన్నారు. తెలుగు భాషకు ప్రాచీన హోదా కోసం మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఎంతో కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆకాశవాణి విశ్రాంత అధికారి సుధామ, రంగస్థల, సినీ నటుడు డాక్టర్ అక్కిరాజు సుందర రామకృష్ణ, ఆచార్య వంగపల్లి విశ్వనాథం, వంశీ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు డాక్టర్ వంశీ రామరాజు, యువభారతి అధ్యక్షుడు డాక్టర్ ఆచార్య ఫణీంద్ర, ఐఐఎంసీ ప్రిన్సిపాల్ కూర రఘువీర్ పాల్గొన్నారు.

వేర్వేరు ఘటనల్లో ముగ్గురి అదృశ్యం



హర్షవర్ధన్

బోరబండ, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి చదువుతున్న విద్యార్థి అదృశ్యమైన ఘటన బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎర్రగడ్డ పాండురంగ(పీఆర్) నగర్‌కు చెందిన గుంకుల హర్షవర్ధన్(15) కార్మికనగర్ ఎల్ఆర్ కిషోర్ హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్నాడు. ఉదయం 9:05 గంటల సమయంలో ఇంటినుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. వారి బంధువులను, తెలిసిన వారిని సంప్రదించినా ఫలితం లేకపోవడంతో అతడి తల్లి గుంకుల విజయలక్ష్మి బోరబండ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. హర్షవర్ధన్ ఆచూకీ తెలిస్తే బోరబండ పోలీసులకు లేదా 8179247960 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

అదృశ్యమైన కారు డ్రైవర్



అరవింద్

కారు డ్రైవర్ అదృశ్యమైన ఘటన బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలసిన వివరాల ప్రకారం.. బోరబండకు చెందిన మంకాల అరవింద్(32) కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అక్టోబర్ 17న భార్యతో గోడవపడి రాత్రి 8 గంటల సమయంలో ఇంటి నుంచి వెళ్లి పోయాడు. బంధువులు, స్నేహితుల వద్ద ఆరాతీసినా ఫలితం లేకపోవడంతో భార్య మంకాలి కల్పన బోరబండ పోలీసులకు ఫిర్యాదు చేసింది. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. ఆచూకీ తెలిసిన వారు 6309761780 నంబర్‌కి లేదా బోరబండ పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఆటో డ్రైవర్..



పిల్లి రాజు

సనత్‌నగర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ పరిధిలోని హేమావతి నగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ పిల్లిరాజు అదృశ్యమయ్యాడు. గత నెల 23న ఆటోతో బయటకు వెళ్లి ఇప్పటి వరకు తిరిగి రాలేదు. రాజు కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు సనత్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు.

పారదర్శకంగా రీకౌంటింగ్ నిర్వహించాలి

- హెచ్‌సీయూ స్టూడెంట్ యూనియన్ స్వతంత్ర అభ్యర్థి కాష్ భాటి

పంజాగుట్ట, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ స్టూడెంట్స్ యూనియన్ ఎన్నికల రీకౌంటింగ్ పారదర్శకంగా నిర్వహించాలని, అధ్యక్ష పదవికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన పరిశోధక విద్యార్థి ఆకాష్ భాటి డిమాండ్ చేశారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్టూడెంట్ యూనియన్ ఎన్నికలు గతనెల 25న జరిగాయని, 26న ఓట్ల లెక్కింపు జరిగిందని, తనుకు అనుమానం రావడంతో రీకౌంటింగ్ కోరగా ఈనెల 2న రీకౌంటింగ్ నిర్వహించారన్నారు. ఏఎస్ఏ-బీఎస్ఎఫ్-డీఎస్‌యూ-ఎస్ఎఫ్ఐ సంఘాల అలయన్స్ అభ్యర్థి ఉమేష్ అంబేడ్కర్‌కు 1313 ఓట్లు రాగా, తనకు 1,295 ఓట్లు వచ్చాయన్నారు. ఎన్నికల లెక్కింపు పారదర్శకంగా నిర్వహించలేదని ఆరోపించారు. చెల్లని ఓట్లను లెక్కించి ఉమేష్ గెలిచినట్లు అధికారులు ప్రకటించారని, ఆయన ఖాతాలో 28 చెల్లని ఓట్లు జమ చేశారన్నారు. మరోసారి రీకౌంటింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. తన డిమాండ్‌పై ఎన్నికల అధికారులు స్పందించకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని హెచ్చరించారు. విద్యార్థులు సిద్దార్థ్ శుక్లా పాల్గొన్నారు.

అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): అప్పుల బాధతో ఓ వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న ఘటన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో చోటు చేసుకుంది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. శామీర్‌పేట్‌కు చెందిన పిట్ల వెంకటయ్య (52) ఏపీలోని పల్నాడు నుంచి రెండేళ్ల క్రితం శామీర్‌పేటకు వచ్చాడు. కూతురు పెళ్లి చేసి కొత్త ఇల్లు కొనడంతో స్తాయికి మించి అప్పులు కావడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. శనివారం ఊరెళుతున్నానని కుటుంబ సభ్యులతో చెప్పి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో దానాపూర్ ఎక్స్‌ప్రెస్ కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి జేబులో దొరికిన అడ్రస్ ప్రకారం కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

మూసీలో దూకి యువకుడి ఆత్మహత్యాయత్నం

కేతేపల్లి, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): వంతెన పైనుంచి మూసీ నదిలోకి దూకి యువకుడు ఆత్మహత్యాయత్నం చేసిన నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలంలోని ఉప్పలపహాడ్ గ్రామ శివారులో ఆదివారం జరిగింది. ఎస్ఐ శివతేజ తెలిపిన వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణాజిల్లా గన్నవరానికి చెందిన వై. కృష్ణ కుమారుడు యశ్వంత్ హైదరాబాద్‌లో ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నాడు. దీపావళి పండుగకు స్వగ్రామం వెళ్లిన యశ్వంత్ ఆదివారం హైదరాబాద్‌కు తన ద్విచక్ర వాహనంపై బయల్దేరాడు. మార్గం మధ్యలో మధ్యాహ్నం మూసీ నదిపై గల వంతెన పైకి రాగానే రోడ్డు పక్కకు మోటార్ సైకిల్‌ను నిలిపిన యశ్వంత్ వంతెనపై నుంచి నదిలోకి దూకేశాడు. అటుగా వెళ్తున్న వాహనదారులు గమనించి కేతేపల్లి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్ఐ శివతేజ తన సిబ్బందితో కలిసి హుటాహుటిన ఘటనా స్థలానికి వచ్చి అతడిని నదిలోంచి బయటకు తీయించారు. తీవ్రగాయాలు కావడంతో ప్రాణాపాయ స్థితికి చేరిన అతడిని 108 అంబులెన్స్‌లో సూర్యాపేట జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రుడి వద్ద లభించిన ఆధారాలతో గన్నవరంలోని అతడి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఏసుక్రీస్తు బోధనలు ఆచరించదగినవి

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్



చర్చిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

అమీర్‌పేట, నవంబర్ 3 (ఆంధ్రజ్యోతి): ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరించదగినవని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఆదివారం ఎస్ఆర్‌నగర్‌లోని క్రిస్టియన్ ఫెలోషిప్ చర్చిలో నిర్వహించిన కృతజ్ఞతర్పణల పండుగలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మానవులంతా సన్మార్గంలో పయనించి సాటివారికి సహాయం చేయాలని చెప్పే ఏసుక్రీస్తు బోధనలను పాటించాలన్నారు. పండగలు ఎన్ని ఉన్నప్పటికీ ప్రపంచం మొత్తం జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, చర్చి కమిటీ ప్రతినిధులు జాయ్ మనోరమ, సైమన్ పీటర్, హైజాక్ రమణ, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, సంతోష్, అశోక్‌యాదవ్, ప్రవీణ్‌రెడ్డి, కూతురు నర్సింహ పాల్గొన్నారు.



ఖైరతాబాద్‌లో నిర్వహించిన సదర్ వేడుకల్లో దున్నపోతు దూకడంతో గాయాలకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న యువజన కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్‌యాదవ్‌ను ఆదివారం ఎమ్మెల్యే దానం నాగేందర్ పరామర్శించారు.

- ఖైరతాబాద్, ఆంధ్రజ్యోతి

ఆంజనేయ స్వామి ఆలయంలో దీపోత్సవం



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఆలయ కమిటీ అధ్యక్షుడు గూడూరి చెన్నారెడ్డి

ఎర్రగడ్డ, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా ఆదివారం ధ్వజస్తంభ దీపోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ధ్వజస్తంభ దాతలు డీఎస్‌పీ చింతపల్లి వంశీమోహన్ రెడ్డి, శోభారెడ్డి, లిసా వంశీరెడ్డి ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయ కమిటీ అధ్యక్షుడు గూడూరి చెన్నారెడ్డి, కమిటీ సభ్యులు డాక్టర్ టీకే విజయలక్ష్మి, దూడల రవిగౌడ్, రాధిక, వన్రాజ్ రెడ్డి తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఆవిర్భావ వేడుకల్లో జెండా ఆవిష్కరించిన డీవైఎఫ్ఐ నాయకులు

రైల్వేలో కాంట్రాక్ట్ పద్ధతిని తొలగించాలి

- డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్

హైదరాబాద్ సిటీ, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): రైల్వేలో కాంట్రాక్ట్ పద్ధతిని ఎత్తివేసి, ఖాళీలను భర్తీ చేయాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డీవైఎఫ్ఐ హైదరాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య పార్క్ వద్ద సంఘం 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ రైల్వేలో రిటైర్డ్ ఉద్యోగులతో ఖాళీలను భర్తీ చేయాలనే ఆలోచనను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం పరిశ్రమలన్నింటిని ప్రైవేటు పరం చేస్తూ ఆదాని, అంబానీలకు కట్టబెడుతోందని మండిపడ్డారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన కేంద్ర ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని ఆరోపించారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరారు.

క్రెడిట్ కార్డు సబ్‌స్క్రిప్షన్ పేరుతో రూ.1.04 లక్షలు లూటీ

హైదరాబాద్ సిటీ, నవంబర్ 3 (ఆంధ్రజ్యోతి): క్రెడిట్ కార్డుకు సంబంధించి వార్షిక చందా (సబ్‌స్క్రిప్షన్) యాక్టివేట్ అయిందని, డీ యాక్టివేషన్ చేయడానికి వివరాలు నమోదు చేయమంటూ లింక్ పంపిన సైబర్ నేరగాళ్లు ఖాతాలోని డబ్బులు కాజేశారు. నగరానికి చెందిన ప్రైవేట్ ఉద్యోగి(46)కి ఫోన్ చేసిన సైబర్ నేరగాళ్లు తాము బ్యాంకు అధికారులమని పరిచయం చేసుకున్నారు. క్రెడిట్ కార్డు సబ్‌స్క్రిప్షన్ యాక్టివేట్ అయిన కారణంగా ప్రతి ఏడాదికి కొంత మొత్తం చెల్లించాల్సి ఉంటుందని, సబ్‌స్క్రిప్షన్ అవసరం లేకుంటే మీ వివరాలు పొందుపరిచి డీ యాక్టివేట్ చేసుకోవచ్చని సూచించారు. దీంతో బాధితుడు వాట్సప్‌లో వచ్చిన లింక్‌ను తెరిచి బ్యాంకు ఖాతా, క్రెడిట్ కార్డు వివరాలు నమోదు చేశాడు. కాసేపట్లో తన బ్యాంకు ఖాతాల నుంచి రూ.1,04,742 వేరే ఖాతాలకు బదిలీ అయినట్లు మెసేజ్ రావడంతో బ్యాంకు అధికారులను సంప్రదించి ఖాతాను ఫ్రీజ్ చేయించాడు. అనంతరం బాధితుడు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.

ఓబీసీ ప్రభుత్వ ఉద్యోగులు ఐక్యంగా ఉండాలి

- తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా
- రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్



సదస్సులో మాట్లాడుతున్న బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్

రాంనగర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఉద్యోగుల సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ పేర్కొన్నారు. ప్రభుత్వరంగ సంస్థల్లో పని చేస్తున్న ఓబీసీ ఉద్యోగులందరూ ఐక్యతను చాటి తమకు రావాల్సిన వాటాను సాధించుకోవాలని పేర్కొన్నారు. బీసీ జనాభా లెక్కలు తేల్చి రాజ్యాంగపరంగా రావాల్సిన వాటాను ఇచ్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో ఈనెల 6వ తేదీ నుంచి బీసీ జనాభా లెక్కల సర్వే చేస్తున్నట్లు తెలిపారు. ఈ సర్వేలో బీసీలందరూ పాల్గొని తమ వివరాలను సర్వే బృందానికి తెలియజేయాలని సూచించారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఓబీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కె.శంకర్, ఎం.మోహన్‌ల అధ్యక్షతన సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నిరంజన్ మాట్లాడుతూ స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ గ్రామీణ ప్రాంతంలోని పేద ప్రజలకు బ్యాంకు రుణాలు అందజేయాలనే లక్ష్యంతో గ్రామీణ బ్యాంకులను ప్రారంభించారని తెలిపారు. గ్రామీణ బ్యాంకులు గ్రామాలలోని పేదలకు కావాల్సిన రుణాలను అందజేసి వారిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు బ్యాంకు ఉద్యోగులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ శాఖలలో పని చేసే ఓబీసీ ఉద్యోగుల మనోభావాలను గుర్తిస్తూ వాటి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఓబీసీ ఉద్యోగులపై ఉన్న క్రీమీలేయర్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. తగిన ప్రమోషన్లు వచ్చేలా పాటుపడతామన్నారు. అనంతరం తెలంగాణ గ్రామీణ బ్యాంకు చైర్మన్ వై.శోభ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు తమ బ్యాంకు సేవలను మరింత విస్తరించేందుకు కృషి చేస్తామన్నారు. ఓబీసీ ఉద్యోగుల డిమాండ్ల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శి కె.శంకర్, ఎం.మోహన్‌లు మాట్లాడుతూ ఓబీసీ ఉద్యోగులకు న్యాయపరంగా రావాల్సిన ప్రమోషన్‌లు ఇతర బెనిఫిట్‌లు వచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ బ్యాంకులో రాష్ట్ర వ్యాప్తంగా 900 ఓబీసీ ఉద్యోగులు పని చేస్తున్నారని వారన్నారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి నూతన కమిటీ ఎన్నికవుతుందన్నారు. ఈ సమావేశంలో ఆలిండియా ఫెడరేషన్ ఆఫ్ ఓబీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జి.కరుణానిధి, ఏఐఆర్ఆర్‌బీఈఏ సెక్రటరీ జనరల్ ఎస్.వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్‌బీఐ ఓబీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.రాజు తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతి

అడ్డగుట్ట, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): రోడ్డుపై ఓ వ్యక్తి చనిపోయి ఉండగా గోపాలపురం పోలీసులు మార్చురీకి తరలించారు. గోపాలపురం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ మాధవి తెలిపిన వివరాల ప్రకారం, సికింద్రాబాద్ క్లాక్ టవర్ సమీపంలో గుర్తుతెలియని 40 ఏళ్ల వ్యక్తి చనిపోయి ఉండగా సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడి ఆచూకీ తెలిస్తే వెంటనే 8712660209 నెంబరుకు సమాచారం ఇవ్వాలని ఎస్సై తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం స్వాధీనం

తిరుమలగిరి నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని మృతదేహాన్ని బొల్లారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై వీరస్వామి తెలిపిన వివరాల ప్రకారం, బొల్లారం సాధనామందిర్ చౌరస్తా వద్ద గల ఓ రేకుల షెడ్డులో గుర్తుతెలియని మృతదేహం పడిఉందని సమాచారం మేరకు ఆదివారం పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. ఒంటిపై ఆరెంజు కలర్ షర్టు, కాఫీ కలర్ ప్యాంటు ధరించి ఉన్నాడని తెలిపారు. ఆ చూకీ తెలిసిన వారు బొల్లా రం పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.



శారదా మల్లేష్‌ను శాలువా కప్పి సత్కరించిన మంత్రి కిషన్‌రెడ్డి

దిశ కమిటీ సభ్యురాలిగా శారదా మల్లేష్

చిలకలగూడ, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ కోఆర్డినేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యురాలిగా బీజేపీ నాయకురాలు శారదా మల్లేష్‌ని నియమిస్తూ హైదరాబాద్ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా శారదా మల్లేష్ మాట్లాడుతూ, అధికారులతో చర్చించి నగర పరిధిలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, మార్గ నిర్దేశనం చేస్తున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు. మంత్రి ఆమెను శాలువా కప్పి సత్కరించి అభినందనలు తెలిపారు.

విద్యార్థి అదృశ్యం

బోరబండ, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): పదో తరగతి చదువుతున్న విద్యార్థి అదృశ్యమైన ఘటన బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎర్రగడ్డ పాండురంగ(పీఆర్) నగర్‌కు చెందిన గుంకుల హర్షవర్ధన్(15) కార్మికనగర్ ఎల్ఆర్ కిషోర్ హైస్కూల్‌లో పదో తరగతి చదువుతున్నాడు. ఉదయం ఇంటినుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. వారి బంధువులను, తెలిసిన వారిని సంప్రదించినా ఫలితం లేకపోవడంతో తల్లి గుంకుల విజయలక్ష్మి బోరబండ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. హర్షవర్ధన్ ఆచూకీ తెలిస్తే పోలీసులకు లేదా 8179247960 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

ఆటోడ్రైవర్ అదృశ్యం

సనత్‌నగర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): సనత్‌నగర్ పరిధిలోని హేమావతి నగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ పిల్లిరాజు అదృశ్యమయ్యాడు. ప్రతిరోజులాగే పిల్లిరాజు గతనెల 23వ తేదీ ఆటో తీసుకొని బయటకు వెళ్లాడు. అప్పటి నుంచి ఇంటికి తిరిగి రాలేదు. బంధువులు, స్నేహితుల ఇళ్ల వద్ద వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పిల్లిరాజు కుటుంబ సభ్యులు సనత్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.



పిల్లి రాజు

సికింద్రాబాద్ రోడ్డుపై గుర్తుతెలియని వ్యక్తి మృతి

అడ్డగుట్ట,నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : రోడ్డుపై ఓ వ్యక్తి చనిపోయి ఉండగా గోపాలపురం పోలీసులు మార్చురీకి తరలించారు. గోపాలపురం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ మాధవి తెలిపిన వివరాల ప్రకారం, సికింద్రాబాద్ క్లాక్ టవర్ సమీపంలో గుర్తుతెలియని 40 ఏళ్ల వ్యక్తి చనిపోయి ఉండగా సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడి ఆచూకీ తెలిస్తే వెంటనే 8712660209 నెంబరుకు సమాచారం ఇవ్వాలని ఎస్సై తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



గుర్తు తెలియని మృతదేహం స్వాధీనం

తిరుమలగిరి నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని మృతదేహాన్ని బొల్లారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై వీరస్వామి తెలిపిన వివరాల ప్రకారం, బొల్లారం సాధనామందిర్ చౌరస్తా వద్ద గల ఓ రేకుల షెడ్డులో గుర్తు తెలియని మృతదేహం పడిఉందని సమాచారం మేరకు ఆదివారం పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. ఒంటిపై ఆరెంజు కలర్ షర్టు, కాఫీ కలర్ ప్యాంటు ధరించి ఉన్నాడని తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు బొల్లారం పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని సూచించారు.

అప్పుల బాధతో రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : తలకు మించిన భారం అప్పుల బాధతో ఓ వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న ఘటన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో చోటు చేసుకుంది. రైల్వే హెడ్ కానిస్టేబుల్ కోటేశ్వర్ రావు తెలిపిన వివరాల ప్రకారం.. శామీర్‌పేట్ ప్రాంతానికి చెందిన పిట్ల వెంకటయ్య (52) ఏపీ పల్నాడు నుంచి రెండేళ్ల క్రితం బతుకు దెరువుకోసం శామీర్‌పేటకు వచ్చాడు. కూతురు పెళ్లి చేసి కొత్త ఇల్లు కొనడంతో స్థాయికి మించి అప్పులు కావడంతో తీవ్ర మనస్థాపానికి గురయ్యాడు. శనివారం ఊరెళుతున్నానని కుటుంబ సభ్యులతో చెప్పి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ 1వ ప్లాట్ ఫాంపైకి చేరుకున్నాడు. ఆ సమయంలో సికింద్రాబాద్‌కు వస్తున్న దానాపూర్ ఎక్స్‌ప్రెస్ ప్లాట్ ఫాంపైకి వస్తుండగా పిట్ల వెంకటయ్య ఒక్కసారిగా దిగిపోయి రైలు పట్టాలు దాటి దానాపూర్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహాన్ని రైల్వే పోలీసులు మార్చురీకి తరలించారు. మృతుడి జేబులో దొరికిన అడ్రస్ ప్రకారం కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

‘ఆర్‌ఆర్‌సీ’కి దారేది?

- మైదానం నుంచి తుకారాం గేట్‌కు రోడ్డులేక ఇబ్బందులు
- సికింద్రాబాద్‌కు వెళ్లాలంటే చుట్టూ తిరగాల్సిందే
- అడ్డగుట్ట వాసులకు దూరమైన బస్టాపు



ఆర్‌ఆర్‌సీ.. లోయేర్ నగర్ కాలనీ



ఆర్‌ఆర్‌సీ మైదానం నుంచి రైల్ నిలయం వైపు వెళ్లే మట్టి రోడ్డు మార్గం

అడ్డగుట్ట, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : అడ్డగుట్ట ఆర్ ఆర్ సీ మైదానం వద్ద ఉన్న ప్రజలకు సికింద్రాబాద్ ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు సరైన దారి లేక ఇబ్బందులు పడుతున్నారు. బస్టాపు దూరమై పోయింది. అడ్డగుట్ట కింది భాగంలో ఉంటున్న వేల కుటుంబాలు ముళ్ల కంచెల దగ్గరే జీవనం సాగిస్తున్నారు. నిర్మానుష్య ప్రాంతం కావడంతో సాయంత్రం ఏడు దాటితే చాలు ఈ ప్రాంత వాసులు బయటికి రావడానికే జంకుతున్నారు. ఈ ఆర్‌ఆర్‌సీ మైదానం నుంచి తుకారాంగేట్, అడ్డగుట్టకు వెళ్లాలంటే చిన్న చిన్న సందుల్లో నడుచుకుంటూ కూడా వెళ్లాల్సిన పరిస్థితి. మట్టి కుప్పలు, కంకర తేలిన రాళ్ల మధ్య ప్రయాణం చేయాల్సి వస్తోంది. ఈ ప్రాంతం నుంచి సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు కేవలం రెండు కిలోమీటర్ల దూరం ఉన్నప్పటికి సరైన దారి లేక ఇక్కడి నుంచి ఈస్ట్‌మారేడుపల్లి మీదుగా సికింద్రాబాద్‌కు వెళ్లాల్సిన పరిస్థితి ఉంటోంది. ఆర్ ఆర్‌సీ మైదానం పక్కనే ఉన్న అడ్డగుట్ట నుంచి పహాడి హనుమాన్ దేవాలయం (రైల్ నిలయం వెనుక వైపు)న చెట్ల మొక్కలు మట్టి రోడ్డు మాత్రం దర్శనమిస్తోంది. పిచ్చి చెట్లు మట్టి రోడ్డును చదును చేసి సీసీ రోడ్డు వేస్తే ఒక వైపు సికింద్రాబాద్ మరో వైపు మెట్టుగూడ, రైల్ నిలయం ఆలుగడ్డ గాంధీ ఆస్పత్రికి కేవలం ఐదు నిమిషాల్లో వెళ్లిపోవచ్చు. గత ఎమ్మెల్యేలకు ఎన్నోసార్లు ఈ విషయాన్ని చెప్పినా ఎవరూ పట్టించుకోలేదు.

సీసీ రోడ్డు కోసం ఎన్నో వినతులు

ప్రతి సారీ ఎన్నికల్లో ఆర్‌ఆర్‌సి వైపు ప్రచారం కోసం వచ్చే నేతలకు ఇక్కడ సీసీ రోడ్డు వేయాలని పదే పదే చెప్పామని స్థానికులు అంటున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే పద్మారావుకు కూడా అనేక సార్లు అందరం కలిసి సమస్యను చెప్పుకున్నాం. పదేళ్లు కావస్తున్నా- ఈ సమస్య మాత్రం తీరడంలేదు. ఇప్పటికైనా ఇక్కడ సీసీ రోడ్డు లేదంటే డాంబర్ రోడ్డు వేయాలని స్థానికులు కోరుతున్నారు. అడ్డగుట్టలో దాదాపు యాభై వేల జనాభా ఉంటుంది. తుకారాంగేట్ వైపు మాత్రమే రోడ్డు ఉందని, ఈ వైపు రోడ్డు వేయకపోవడంతో ఉద్యోగాలకు వెళ్లాల్సిన వారు ఇబ్బందులకు గురవుతున్నారు.

రాత్రి అయిందంటే.. పాముల భయమే

ఇక్కడ ఇళ్లల్లో ఉంటున్న వారందరూ రాత్రి అయిదంటే చాలు భయానికి గురవుతున్నారు. చెట్లపొదల నుంచి చిన్న చిన్న పాములు బస్తీలోకి రావడంతో పిల్లల్ని కూడా ఇంట్లోనే ఉంచుకుంటున్నాం. చాలా సార్లు బస్తీలో రాత్రి సమయంలో పాములు తిరుగుతున్నా, ఎవరికి ఫిర్యాదు చేయాలో అర్థం కావడంలేదు. ఆర్‌ఆర్‌సీ మైదానాన్ని ఆనుకుని ఉన్న మొండి బండ నగర్ గుడిసెలకు ప్రతి రోజు చిన్న చిన్న పాములు వస్తున్నాయి. ఇప్పటికైనా ఈ సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

నిరుపేదలకు అండగా ఉంటా: ఎంపీ ఈటల



వార్డ్-7 కాలనీల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్

తిరుమలగిరి నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): నిరుపేదలకు అండగా ఉంటానని పేదలకు అన్యాయం జరిగితే పోరాటం చేసి సాధించుకుంటామని మల్కాజ్‌గిరి పార్లమెం టు సభ్యుడు ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం కంటోన్మెంట్ పరిధి లోని వార్డ్-7 కాలనీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మూసీ నది సుందరీకరణ చేయడానికి వ్యతిరేకం కాదు కానీ అక్కడ ఎన్నో ఏళ్లుగా నివసిస్తున్న పేద వర్గాలకు ప్రభుత్వం సరైన న్యాయం చేయాలని సూచించారు. అదేవిధంగా తిరుమలగిరి విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద రోడ్డు ఇరుకుగా ఉన్న నేపథ్యంలో ట్రాఫిక్ జామ్ అవుతుందని చౌరస్తాను అభివృద్ధి చేయాలని, ప్లేగ్రౌండు వయోవృద్ధుల కోసం ఓపెన్ జిమ్, కాలనీలలో నిర్మానుష్య ప్రాంతాలలో పోకిరీలు మత్తు పదార్థాలను తీసుకుంటూ నానా హంగామా చేస్తున్నారని దీంతో మహిళలు భయపడుతున్నారని ఈటలకు కాలనీ వాసులు మొరపెట్టుకున్నారు. దీంతో పాటు సూర్య భగవాన్ దేవాలయం వద్ద ఉన్న ప్రభుత్వ స్థలంలో పెద్ద కమ్యూనిటీ హాల్ ను నిర్మించాలని వారు ఆయనను కోరారు. సూర్య ఎన్‌క్లేవ్, అరుణ ఎన్‌క్లేవ్, సాయి ఎన్‌క్లేవ్ కాలనీలను కలుపుతూ ఔట్‌పోస్టును ఏర్పాటు చేయాలని ఆయనను కోరారు. ఈ సమస్యలను అన్నింటినీ ప్రణాళిక బద్ధంగా చేసుకుంటూ ముందుకు వెళ్తానని ఈటల చెప్పారు. తిరుమలగిరి విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ట్రాఫిక్ జామ్ కాకుండా రక్షణ శాఖ స్థలం ఉన్న నేపథ్యంలో రక్షణ శాఖ అధికారులతో మాట్లాడి చౌరస్తాను వెడల్పు చేసి సిగ్నల్స్, ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా అభివృద్ధి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. మల్కాజ్‌గిరి పార్లమెంటు నియోజకవర్గంని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో వార్డ్-7 బీజేపీ అధ్యక్షుడు ప్రభు ప్రశాంత్, అలంక్రిత మెడోస్ కాలనీ అధ్యక్షుడు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ మాజీ డైరెక్టర్ నరసింహ, బంజార నగర్ కాలనీ కార్యదర్శి వైవీ రావు, ఐటీబీ కాలనీ అధ్యక్షుడు జయశంకర్, దుర్గా విహార్ కాలనీ రవి కుమార్, శాలిని, మహేష్, బోస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఎంపీ ఈటలను కాలనీ వాసులు శాలువా కప్పి సత్కరించారు.

వృద్ధాప్యాన్ని జయించడానికి ఆధునిక వైద్యం

- కిమ్స్ ఆస్పత్రిలో చర్మ వైద్యుల సదస్సులో డెర్మటాలజిస్టులు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న వైద్యులు ఏకే లహిరి, జెవిడిఎస్ ప్రసాద్, ఆనంద్ కుమార్ ఒగ్గు, సంబిత్

రాంగోపాల్‌పేట్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): వృద్ధాప్యాన్ని జయించేందుకు ఆధునిక వైద్యం తోడ్పడుతుందని సీనియర్ డెర్మటాలజిస్టులు అన్నారు. ఆదివారం సికింద్రాబాద్ మినిస్టర్ రోడ్డులోని కిమ్స్ ఆసుపత్రిలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ డెర్మటాలజిస్ట్స్ వెనీరియాలజిస్ట్స్ అండ్ లెప్రాజిస్ట్స్ (ఐఈడీవీఎల్) తెలంగాణ శాఖ అధ్వర్యంలో నిర్వహించిన "అప్‌డేట్ ఇన్ ప్రొసీజరల్ డెర్మటాలజీ" సదస్సు నిర్వహించారు. సదస్సులో రాష్ట్రం నలుమూలల నుంచి సుమారు 300 మంది డెర్మటాలజిస్టులు పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించిన కిమ్స్ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ సంబిత్ సాహు మాట్లాడుతూ... వైద్య వృత్తిలో నిరంతరం నేర్చుకోవడం అనేది చాలా కీలకమని, డెర్మటాలజిస్టులు ఈ దిశగా వస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కిమ్స్ ఆసుపత్రి కన్సల్టెంట్ డెర్మటాలజిస్టు ఆనంద్ కుమార్ ఒగ్గు సదస్సుకు నిర్వాహకులుగా వ్యవహరించగా, డాక్టర్ ఏకే లహరి ఈ సదస్సుకు సైంటిఫిక్ కన్వీనర్‌గా వ్యవహరించారు. సదస్సులో ప్రధానంగా వృద్ధాప్యాన్ని జయించేందుకు ఉన్న వివిధ రకాల పద్ధతులు, మూలకణ చికిత్సలు, గోళ్లలో వచ్చే ఇన్‌ఫెక్షన్లు, మచ్చల నివారణకు వస్తున్న ఆధునిక చికిత్సలు లాంటి అంశాలపై లోతుగా చర్చించారు.

మూలకణ చికిత్సలు చాలా విప్లవాత్మక ఫలితాలను ఇస్తున్నాయని, వీటి గురించి డెర్మటాలజిస్టులు మరింత పరిశోధనలు చేయాలని సూచించారు. ఐఈడీవీఎల్ జాతీయ గౌరవ కార్యదర్శి భూమేష్ కుమార్, కోశాధికారి ఎస్‌బి కవిత, తెలంగాణ శాఖ అధ్యక్షుడు డాక్టర్ వెంకటకృష్ణ, ప్రధాన కార్యదర్శి జేవీడీఎస్ ప్రసాద్, కోశాధికారి డాక్టర్ షహన, సీనియర్ డెర్మటాలజిస్టులు ఎస్.రమేష్, సుధారాణి, సుధావాణి, సాయికృష్ణ, ఉషా, సమత, రెహమాన్, ఇమ్రాన్ అలీ, రాజ్ కిరిట్, నజియా, రేఖాసింగ్, నిషిత, శృతి, సుప్రజ, రాకేష్ కుమార్, అసియా బేగం, ఢిల్లీకి చెందిన సీనియర్ చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ మానస్ చటర్జీలు సదస్సులో ప్రసంగించారు.

సుప్రీంకోర్టు తీర్పుతో మాలల్లో చైతన్యం

- ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి



రిసాలబజార్ అంబేడ్కర్ సామాజిక భవనంలో మాలల అవగాహన సదస్సులో ఎమ్మెల్యే వివేక్

తిరుమలగిరి, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పుతో మాలల్లో చైతన్యం వచ్చిందని ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి అన్నారు. ఆదివారం బొల్లారంలోని రిసాలబజార్ అంబేడ్కర్ సామాజిక భవనంలో ఏర్పాటు చేసిన సుప్రీంకోర్టు తీర్పు మాలల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. రాజ్యాంగ పరంగా ప్రతీ సామాజిక వర్గం తమ హక్కుల కోసం పోరాడవచ్చన్నారు. మాలలు సంఘటితం కావాల్సిన అవసరముందన్నారు. మాల సామాజిక వర్గం పై ఇంతవరకు రాజకీయ నేతలు దృష్టి పెట్టలేదన్నారు. ఇక నుంచి దృష్టి పెట్టేలా మాల సంఘాలు సత్తా చాటాలన్నారు. డిసెంబరులో జరిగే మాల మహాసదస్సు ద్వారా రాజకీయ నేతలకు కనువిప్పు చేస్తామన్నారు. అంతకుముందు సదర్‌బజార్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ రాజు ఉస్తాద్, కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యుడు లోకనాథం, సదస్సు కన్వీనర్లు శ్రీరాములు, రమేష్, ఉస్తాద్, నర్సయ్య చెన్నయ్య పాల్గొన్నారు.

విద్యతోనే మెరుగైన సమాజం

- తెలంగాణ విద్యా కమిషన్ సలహాదారు ఆర్.వెంకటరెడ్డి



సదస్సులో ప్రసంగిస్తున్న ఆర్. వెంకటరెడ్డి

చిలకలగూడ, నవంబరు3 (ఆంధ్రజ్యోతి): నాణ్యమైన విద్య అందించినప్పుడే ఉత్తమ సమాజం నిర్మించబడుతుందని వక్తలు పేర్కొన్నారు. మెట్టుగూడ డివిజన్ దూద్‌బావి కమిటీ హాల్‌లో ఆదివారం సీపీఐ ఆధ్వర్యంలో కొమరెల్లి బాబు అధ్యక్షతన 'పేదరికం నిర్మూలనలో ప్రభుత్వ విద్య పాత్ర' అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ విద్యా కమిషన్ సలహాదారుడు ఆర్.వెంకటరెడ్డి, ప్రత్యేక అతిథిగా హాజరైన డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ గాజుల శ్రీధర్ మాట్లాడుతూ, పేద వర్గాల ప్రజలకు నాణ్యమైన విద్య అందినప్పుడే పేదరికం నిర్మూలన, సామాజిక రుగ్మతలు, అసమానతలు తొలగి పోతాయని అన్నారు. ప్రభుత్వాలు నాణ్యమైన విద్య, తక్కువ ఖర్చుతో అందరికీ అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. ప్రభుత్వ విద్య విషయంలో రాజకీయాలకతీతంగా వ్యవహరించి మెరుగైన విద్యను అందించటానికి అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సికింద్రాబాద్ జిల్లా కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్, సీఆర్‌పీఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మీనారాయణ, ప్రధానోపాధ్యాయులు మల్లికార్జున రెడ్డి, రామలీల, పద్మ తదితరులు పాల్గొన్నారు.

శివలింగేశ్వరస్వామి ఆలయంలో కార్తీక పూజలు



ఆకాశ దీపం వెలిగిస్తున్న జంపన

సికింద్రాబాద్, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం పవిత్రమైనదని, నియమ నిష్టలతో భక్తులు పూజలు జరపడం ద్వారా శుభం చేకూరుతుందని సికింద్రాబాద్ కంటోన్మెంట్ పాలక మండలి మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అన్నారు.

బోయినపల్లి చిన్నతోకట్ట సంజీవయ్యనగర్ వీకర్ సెక్షన్‌లోని శ్రీదేవి పోచమ్మ శివలింగేశ్వర స్వామి ఆలయంలో ఆయన శనివారం రాత్రి ఆకాశ దీపాన్ని వెలిగించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు.

ఈ మాసంలో దేవుళ్లను పూజించి కరుణాకటాక్షాలు పొందాలని భక్తులను కోరారు. అశోక్‌కుమార్, నగేష్, యాదవరావు, వెంకటేశ్వర్, సిద్ధార్థ్, సువర్ణ, గౌరి, లక్ష్మీ, పుష్పలత, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు

విఘాతం కలిగిస్తే ఊరుకోం

● రాంగోపాల్‌పేట్ ఇన్‌స్పెక్టర్ నర్సింగరావు



రాంగోపాల్‌పేట్,నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : రాంగోపాల్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించాలని చూస్తే ఊరుకునేది లేదని రాంగోపాల్‌పేట్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ టి.నర్సింగరావు హెచ్చరించారు. ఈ సందర్భంగా 'ఆంధ్రజ్యోతి'తో ఇన్‌స్పెక్టర్ పలు విషయాలను వెల్లడించారు.

రాంగోపాల్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎంత మంది రౌడీ షీటర్లు ఉన్నారు ? వారిని ఎలా నియంత్రిస్తున్నారు ?

ముగ్గురు రౌడీ షీటర్లు ఉన్నారు. ఒక కేసులో వారిపై సెక్షన్ 307 బుక్ కావడం వల్ల వారిపై రౌడీ షీట్ తెరిచాం. ప్రతి రోజు గమనిస్తూ మానిటర్ చేస్తున్నాం. గత మూడు సంవత్సరాలుగా వారి నడవడికను గమనిస్తున్నాం. వారు ఉద్యోగాలు చేసుకుంటూ ఉన్నారు.

పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్ని దేవాలయాలు, మసీదులు, చర్చీలు ఇతర ప్రార్థనా మందిరాలు ఉన్నాయి ?

36 దేవాలయాలు, మసీదులు, దర్గాలు కలిపి 9 ఉన్నాయి. రెండు పార్సీ దేవాలయాలు ఉండగా చర్చీ ఒక్కటి కూడా లేదు.

ఇటీవల సికింద్రాబాద్ ముత్యాలమ్మ దేవాలయంపై జరిగిన దాడి ఘటనతో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు ?

పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని దేవాలయాలు, మసీదులు, దర్గాలు ఇతర ప్రార్థనా మందిరాలను ఎవరు నిర్వహిస్తున్నారు. వాటి వద్ద సీసీ కెమెరాలు ఉన్నాయా లేదా? అన్న వివరాలు సేకరించి గమనిస్తున్నాం. సీసీ కెమెరాలు లేని ఆలయాలకు ఏర్పాటు చేసుకోవాలని సూచనలు చేశాం.

నేడు ఉజ్జయినీ మహాకాళి ఆలయంలో అన్నంతో అభిషేకం

సికింద్రాబాద్, నవంబర్ 3(ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసేలా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళి ఆలయంలో సామూహిక కార్తీక మాస దీపోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి గుత్తా మనోహర్‌రెడ్డి తెలిపారు. దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు పేర్కొన్నారు. ఇందులో భాగంగా కార్తీక మాసం తొలి సోమవారం అన్నంతో అభిషేకం చేస్తున్నట్టు చెప్పారు. ప్రతి రోజూ దీపాలంకరణ, ప్రవచనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని మనోహర్‌రెడ్డి వెల్లడించారు.

మదర్సా నుంచి పిల్లలు అదృశ్యం

జవహర్‌నగర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): మదర్సాలో చదువుకుంటున్న ఇద్దరు బాలురు ఎవరికీ చెప్పకుండా పారిపోయిన సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్‌హెచ్‌వో సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం.. మల్కారంలో మహ్మద్ యూనస్ తన ఇద్దరు కుమారులు, ఒక కుమార్తెతో కలిసి నివాసం ఉంటున్నారు. ఆర్మీ డెంటల్ కాలేజీ సమీపంలో ఉన్న బిలాల్ మజీద్-మదర్సాలో తన ఇద్దరు కుమారులు ఇస్మాయిల్ (12) ఇబ్రహీం (10) చదువుకుంటున్నారు. ఈ నెల 2న రాత్రి పడుకున్న వారు ఉదయం లేచేసరికి కనిపించకుండా పోయారు. ఆదివారం జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.



చర్చిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

ఏసు బోధనలు ఆచరించదగినవి

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్

అమీర్‌పేట, నవంబర్ 3 (ఆంధ్రజ్యోతి): ఏసుక్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరూ ఆచరించదగినవని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ఆదివారం ఎస్‌ఆర్‌నగర్‌లోని క్రిస్టియన్ ఫెలోషిప్ చర్చిలో నిర్వహించిన కృతజ్ఞతర్పణల పండుగలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మానవులంతా సన్మార్గంలో పయనించి సాటివారికి సహాయం చేయాలని చెప్పే ఏసుక్రీస్తు బోధనలను పాటించాలన్నారు. పండగలు ఎన్ని ఉన్నప్పటికీ ప్రపంచం మొత్తం జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, చర్చి కమిటీ ప్రతినిధులు జాయ్ మనోరమ, సైమన్ పీటర్, హైజాక్ రమణ, బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, సంతోష్, అశోక్‌యాదవ్, ప్రవీణ్‌రెడ్డి, కుమార్తె నర్సింహ పాల్గొన్నారు.



అడ్డగుట్టలో ఎంసీపీఐ పార్టీ కార్యాలయంలో పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కార్యకర్తలు

ఎంసీపీఐ కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ

అడ్డగుట్ట, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ప్రస్తుత రాజకీయ పరిస్థితులు-మతోన్మాద ఫాసిస్టు కార్పొరేట్ శక్తుల ప్రమాదం వామపక్ష కమ్యూనిస్టు శక్తుల కర్తవ్యం అనే అంశంపై ఈనెల 7న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే సెమినార్‌ను విజయవంతం చేయాలని ఎంసీపీఐ అడ్డగుట్ట డివిజన్ కార్యదర్శి యాదగిరి పిలుపునిచ్చారు. అడ్డగుట్టలో ఆదివారం ఎంసీపీఐ పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు పోస్టర్లను ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడే జి.మల్లేష్ ఐక్య ప్రజా నాట్యమండలి నాయకుడు రాజు, శంకర్, ఏసీటీయూ సికింద్రాబాద్ ఏరియా కమిటీ అధ్యక్షుడు లక్ష్మణ్, ఏఐపీడబ్ల్యూ సభ్యురాలు స్వప్న, యాదగిరి పాల్గొన్నారు.